ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 9-11-2025 | పేజీలు: 13

## ఆ ఇద్దరి మధ్య నలిగిపోతున్న దళితులు

- కంపుతో చంపేస్తున్నారు... చెబితే కాలం వెళ్లదిస్తున్నారు
- బంబారాలో డ్రైనేజీ వ్యవస్థ దారుణం
- అంతాఇంతా కాదు పేరడీ మొత్తం మురుగుతో కంపూకంపు
- రోజులుగా దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- కంపుతో అనారోగ్యం సమస్యలతో జ్వరాలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



7లో

# రోడ్డెక్కిన రైతులు

**జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో**

- వందలాదిగా నిలిచిపోయిన వహనాలు
- పోలీసుల భారీ బందోబస్తు
- కలెక్టర్ హామీ తో ఆందోళన విరమణ
- తేమ శాతాన్ని 12 నుంచి 20కి పెంచి రైతుల వద్ద ఉన్న పత్తిని కొనుగోలు చేయాలి
- కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలి
- రైతుల డిమాండ్

4లో






# విధులలో నిజాయితీ

# క్రమశిక్షణ తప్పనిసరి

**పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధులు చేపట్టాలి**

- మండల పరిధిలో రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రత్యేక చర్యలు
- విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి
- పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికా ర్డుల నవీకరణ ఎప్పటికప్పుడు సక్రమంగా జరగాలి
- బాధితుల ఫిర్యాదులను పరి ష్కరించే దిశగా కృషి చేయాలి
- నేరస్తుల పట్ల కఠినంగా వ్యవ హరించాలి
- మండలంలో సిసిటివి కెమెరా ల ఏర్పాటుకు కృషి చేయాలి
- తాంసి పోలీస్ స్టేషన్ పరిశీలన: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

3లో

# దేశంలో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం

- సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం
- కీలక ఖనిజాలలో భాగస్వాములమవుతామని వెల్లడి
- సింగరేణి విస్తరణలో ఇది ఒక శుభపరిణామం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

4లో



# జిల్లాలో స్వచ్ఛత, నీటిసంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్ష ణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపునకు నవం బర్ 13, 14 తేదీల్లో విస్తృత కా ర్యక్రమాలు నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 13న మండలాల పరిధిలో ఎంపిక చేసిన పంచాయతీల్లో "మన ఊరు -మన నీరు" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, గ్రామస్తులతో అవగా హన ర్యాలీలు ఏర్పాటు చేసి, నీటి సంరక్షణపై ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించాలని సూ చించారు. అనంతరం పాఠశా లల్లో స్పీచ్‌లు, డిబేట్‌ల ద్వారా నీటి ప్రాముఖ్యత, పొదుపు చ ర్యలపై విద్యార్థులకు అవగా హన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచా యతీలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీ టి నిల్వలు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, కమ్యూనిటీ సోక్ పి ట్స్ ఏర్పాటు చేయాలని సూ చించారు.నవంబర్ 14న అన్ని పాఠశాల కాంప్లెక్సుల్లో "ఆరోగ్య జాతర" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తో స్కిట్స్, పాటలు, నృత్యా లు నిర్వహించి ఆరోగ్యంపై సం దేశాలు ఇవ్వాలని సూచించా రు. అదేవిధంగా అన్ని పాఠశా లల్లో న్యూట్రి గార్డెన్స్ (పోషక తోటలు)ను ఈజీఎస్ కింద ప్రా రంభించాలని ఆదేశించారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో భాగంగా ప్రతి పాఠశాలలో ప రిశు భ్రత కార్యక్రమాలు చేపట్టి, పాడైన వస్తువులను ఉపయో గించదగినవి, మరమ్మతు చేయ దగినవి, వాడ లేనివిగా మూడు రకాలుగా వర్గీకరించా లని కలెక్టర్ సూచించారు. విని యోగం లేని సామగ్రి, స్క్రాప్ ను గ్రామపంచాయతీకి అప్ప గించాలని ఆదేశించారు. పాఠ శాలలు, గ్రామాలు పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్ష ణలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల అమ లులో డిఆర్డిఏ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# జనావాసాలలో పందుల సం చారాన్ని నియంత్రించాలి





**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** జనావాసాలలో పందుల సం చారాన్ని నియంత్రించాలని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు శని వారం రోజున ఉట్నూర్ పరి ధిలోని పలు ప్రాంతాలలో పం దులను పట్టుకుని అటవీ ప్రాం తానికి తరలించారు. ప్రజల సంక్షేమం, వ్యవసాయ పంట సాగును కాపాడేందుకు చర్య లు తీసుకోవడం జరుగుతుంద ని ప్రాజెక్టు అధికారి తెలిపారు. వ్యవసాయ పంట సాగును పందుల దాడి నుండి రక్షించ డంతో పాటు పందుల కారణం గా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్యా న్ని కాపాడే చర్యలలో భాగంగా పందులను అటవీశాఖ సిబ్బం ది సమన్వయంతో పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించ డం జరుగుతుందని తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పాలన దేశానికే ఆద ర్శం
- ఎన్నికల హామీలు అమలు చే స్తూ, అన్ని వర్గాల సంక్షేమం కో సం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు
- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** జన హృదయ నేత , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మావలలోని వారి నివా సంలో జరిపిన ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమాను లతో కలిసి కేక్ కట్ చేశారు. అ నంతరం బాణాసంచా పేల్చి రే వంత్ రెడ్డి కి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజాసే వలో నిమగ్నమవుతూ రాష్ట్రా భివృద్ధికి పాటుపడటంలో భ గవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదిం చాలని ఆకాంక్షించారు. ప్రజల కు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కా లంలో కూడా ప్రజల ఆశయా లకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందు కు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మావల మండ ల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగ రాజు,మాజీ ఎంపీపీ అట్ల గోవ ర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెం బర్ రహీమ్ ఖాన్, మైనారిటీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కె అలీ మ్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు నలిమేల నవీన్ రెడ్డి, కు దురుపాక సురేష్, చారి, బాల కృష్ణ, కొరటి ప్రభాకర్, మరసు కోలా గౌతమ్, రెండ్ల రాజన్న, అన్నం సంటేనా, రవి, నైతం శ్రీ నివాస్, సాకటి సాగర్, తొడ సం వెంకటి, సాకటి గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



# సిరికొండ లో ఘణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**ఇచ్చోడ రూరల్, నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడు కలు ఘనంగా జరుపు కున్నా రు. ఈ సందర్భంగా సిరికొండ మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్ కేక్ కట్ చేసి ఒకరికొ కరు మిఠాయిల పంచుకున్నా రు. మండల అధ్యక్షులు మా ట్లాడుతూ పదేళ్ల కారు చీకట్ల లో ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడు వె లుగుతున్న కాంతి కిరణంలా ఈ రాష్ట్రాన్ని మార్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు జెడ్పిటిసి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు ఎదిగి ప్రశ్నించే గొంతుక ప్రజల గొంతుక అయిన నాయ కులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ నుముల రేవంత్ రెడ్డి అని కొని యాడారు. అలాగే సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ తరపున ముఖ్యమంత్రికి పుట్టి న రోజు శుభాకాంక్షలు తెలుపు తూ ధన్యవాదాలు చెప్పారు.

# బిర్సా ముండా జయంతి బహి రంగ సభను విజయవంతం చేయండి

**మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సో యం బాపూరావు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 8, ప్రజా జ్యోతి):** ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమం మహారా ష్ట్ర లోని యావత్మల్ జిల్లాలోని సమతా మైదానం లో ఈ నెల 16 న ఘనంగా నిర్వహించు కో వడం జరుగుతుందని మాజీ ఎంపీ రాజగోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయంబా పురావు తెలిపారు. ఆదివాసు లు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎనలేని ఎన్నో పో రాటాలు జరుగుతున్న పాలక వర్గాలు పట్టించుకునే పాపాన పోలేదన్నారు. వలస వచ్చిన వారికి అభివృద్ధి కి సహకరిస్తు న్న ప్రభుత్వాలు పుట్టుకతో ఇ క్కడే ఉంటున్న ఆదివాసులకు మాత్రం ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందంగా వ్యవ హరిస్తున్నారన్నారు. కనుకనే బిర్సా ముండా జయంతి సం దర్భంగా జాతీయ స్థాయి లో ఆదివాసీ హక్కులపై చర్చలు జరిపి న్యాయ పోరాటానికి ముందుకు వెళ్ళే విధంగా గత కార్యక్రమాన్ని సమీక్షించుకుని, భవిష్యతు పోరాటాలకు ముం దడుగు వేయబోతున్నామని అన్నారు. శని వారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం లో బిర్సాముండా జ యంతి సందర్భంగా నిర్వహిం చే సభా గోడ పత్రులను ఆయ న శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిర్సా క్రాంతి దళ్ అధ్యక్షులు కినక సురేష్ , రాజ్ గోండు సేవా సమితి రా ష్ట్ర అధ్యక్షుడు సోయంబాపు రావు , నాయకులు సెడ్మాకి ఆనందరావు, కుర్సెంగ తా నాజీ, పెందూర్ మోహన్, మెస్రం ఫరీద్, నరేష్ , నాయ కులు పాల్గొన్నారు.



# విధులలో నిజాయితీ, క్రమ శిక్షణ తప్పనిసరి





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** పోలీసులు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధులు చేప ట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ అన్నారు. వా ర్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరును పరిశీలించడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ శని వారం తాంసి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీని పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిధ ర్, తాంసి ఎస్ ఐ జీవన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీక రించిన జిల్లా ఎస్పీ, పోలీస్ స్టే షన్ ఆవరణను పరిశీలించి ప రిశుభ్రతపై ప్రశంసించారు. పో లీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశ గా సిబ్బందిని కేటాయించి, పో లీసు గౌరవ ప్రతిష్టలు పెంచే వి ధంగా విధుల నిర్వహణ చేప ట్టాలన్నారు. సమాజంలో నేర స్తుల పట్ల కఠినంగా వ్యవహరి స్తూ ఉండాలని, అమాయకుల ను, బాధితులను మోసం చేసే మోసగాళ్ల పై చట్టపరంగా చర్య లను తీసుకోవాలని సూచించా రు. పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆ టంకపరచిన వారిని ఉపేక్షించ రాదని తెలియజేశారు. మండ లంలో ప్రతి ఒక్క గ్రామానికి వి పిఓ ని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహ న ప్రమాదాలు జరగకుండా రో డ్డుపై సాయంత్రం సమయాల లో విజిబుల్ పోలీసింగ్ నిర్వ హిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపె న్ డ్రింకింగ్ జరగకుండా పర్యవే క్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు సేవించడం, రవాణా, పండించడం, వ్యాపా రం లాంటివి జరగకుండా ని ఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల ని ర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తె లిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహి ళల పట్ల జరుగు నేరాలు, బా లికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించా రు. యువతకు భవిష్యత్తుపై మరియు వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచా లన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధం గా కృషి చేస్తూ, గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై తెలియజేయాలన్నారు. రి కార్డులను పరిశీలించి ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాల న్నారు, దీర్ఘకాలికంగా పెండిం గ్ లో ఉన్న కేసులను దర్యాప్తు పూర్తి చేసి కోర్టు లో చార్జి షీటు దాఖలు చేయాలని తెలియ జే శారు. రిసెప్షన్, బ్లూ కోర్ట్, డయ ల్ హండ్రెడ్, సిడిఓ, వర్టికల్స్ ని ర్వహించే సిబ్బంది విధులను ప్రతివారం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది స మక్షంలో అధికారులందరూ మొక్కలు నాటి పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది కి కేటాయించిన పోలీసు ఆర్టికల్స్ సామాగ్రిని పరిశీలించి సర్వీసును సక్రమం గా నిర్వహించాలని ఎలాంటి రిమార్కులు లేకుండా ఉండాల ని తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉం డాలని, పరేడ్ వల్ల శారీరక మానసిక దృఢత్వం లభిస్తాయి అని, పోలీసు గౌరవం పరేడ్ వ ల్ల లభిస్తుందని తెలిపారు. లా ఠీ పరేడ్ నిర్వహించి, అత్యవస ర పరిస్థితులలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సి బ్బంది తీసుకోవాల్సిన చర్యల పై శిక్షణను పరిశీలించారు. వి ధులలో ఉత్తమ ప్రతిభ కనబరి చిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీ వన్ రెడ్డి రూరల్ సీఐ కె ఫణిం దర్ తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కా ర్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రె స్ శ్రేణులు
- భారీ కేక్ కట్ చేసి సంబరాలు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్ రెడ్డి జ న్మదిన వేడుకలు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయం ప్రజా సేవాభవన్ లో ఘనంగా జరిగాయి. శనివా రం పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు భారీ కేక్ కట్ చేసి ఒకరి కొ కరుతినిపించుకొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప ట్టణాధ్యక్షులు గుడిపల్లి నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రజోపయోగ సంక్షేమ పథకా లు అమలు చేసి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని కొనియా డారు. కేసీఆర్ ఫ్యామిలీ అవినీ తిని ఎక్కడికక్కడ ఎండగడు తూదూసుకుపోతున్నారన్నారుసుపరి పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నా రని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని ప్రజలకు ఇంకా ఎనలేని సేవలందించా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నా యకులు దిగంబర్ రావు పటే ల్, గుడిపెల్లి నగేష్, సామ రూ పేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, ము నిగెల విట్టల్, బండి దేవిదాస్ చారి, ఎం ఏ షకీల్, రాంకుమార్, శ్రీలేఖ, షబాన, ఆలం రూ పారోస్ ,ఇజ్జగిరి సంజయ్, మ హ్మద్ రఫీఖ్, కందుల సుకెంద ర్, చుక్కబొట్ల రాకేష్, అజయ్, పుంద్రు నరేష్ రెడ్డి, ఖయ్యుమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుకు ఆహ్వాన పత్రిక

**సారంగాపూర్, నవంబర్ 03,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ త్రయాహ్నిక ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. ఈ నెల 11 నుండి 13 వరకు వేద పండితులు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి లకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## రేపు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**సోన్, నవంబర్ 08(ప్రజా జ్యోతి):** సోన్ మండలం పాక్ పట్ల గ్రామాల్లో 33/11కేవి సబ్ స్టేషన్ల మరమ్మత్తు ల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని,ఏ ఈ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాదాపూర్ పాక్ పట్ల, గంజాల్,గాంధీనగర్, లెఫ్ట్ పోచంపాడ్, గ్రామాలకు విద్యుత్తు నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు త్రీ పేజ్ కరెంటు రాత్రి సమయంలోనే అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## వీడిసి ఆధ్వర్యంలో నేడు ఖానాపూర్ లో జ్యేష్ఠక్క పండుగ

**ఖానాపూర్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి ):** గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఇంటింట గల పాత వస్తువులను ముఖ్యంగా చాటలు చెప్పులు చీపురులతోపాటు పాత బట్టలను సైతం గ్రామాల్లో వివిధ కుల సంఘాల ప్రజలు పొలిమేరా దాటించే పండగే జేష్టక్క పండుగని గ్రామ పెద్దలు వివరించారు ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో ఆదివారం ఉదయం జ్యాష్టక్క పండగలను నిర్వహిస్తున్నట్లు వి డి సి అధ్యక్ష కార్యదర్శులు బిసి రాజన్న ద్యావతి రాజేశ్వర్ లో ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖానాపూర్ లో గల రూట్ మ్యాప్ ను వివరించారు తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ఉదయం ఆరున్నర గంటలకు విద్యానగర్ రాజీవ్ నగర్ సుభాష్ నగర్ చెందిన ప్రజలు ఎన్టీఆర్ చేక్ వద్ద కలిసి శాంతినగర్ చౌరస్తా చేరుకోవాలన్నారు అలాగే పద్మవతి నగర్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ముందు మీదుగా లారీఅడ్డా శాంతినగర్ చౌరస్తాకు గాంధీనగర్ అశోక్ నగర్ వాసులు శాంతినగర్ చౌరస్తాకు చేరుకొని అక్కడ అందరూ కలిమిగా శివాజీ నగర్ దిలార్పూర్ చౌరస్తా అంబెద్కర్ నగర్ మీదుగా రేణికొని వాగు గ్రామ సరిహద్దుగా చేరుకోవాలని వి డి సి కమిటీ ప్రకటనలో తెలిపింది సనాతన ధర్మంగా జరిగే ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని సందర్భంగా వీడీసీ అధ్యక్ష కార్యదర్శులు బిసి రాజన్న ద్యావతి రాజేశ్వర్లు కోరారు



# ఘణంగా కార్తీక దీపోత్సవం

**సందడిగా మారిన మత్తడి వాగు తీరం పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** తాంసి మండలంలోని మత్తడి వాగు తీరం కార్తిక దీపోత్సవం తో సందడిగా మారింది. వైభ వంగా జరిగిన గంగా హారతి కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన శివపార్వ తుల కళ్యాణం, కార్తిక స్వామి కి ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్న కలెక్టర్ అనంతరం వేదపండి తుల మంత్రోచ్చరణల మధ్య గంగా హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మత్తడి వాగు పరిసరా లు సహజ సిద్ధ సౌందర్యంతో కళకళలాడుతున్నాయని, గ్రా మీణ పర్యాటకం అభివృద్ధికి ఇది అనువైన ప్రదేశమని పేర్కొ న్నారు. అవసరమైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత శాఖలతో సమావేశాలు నిర్వ హించి చర్యలు వేగవంతం చే స్తామని తెలిపారు. గ్రామ ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్య లను శాశ్వత పరిష్కారం దిశ గా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ట్టు, పెండింగ్‌లో ఉన్న పనుల ను త్వరితగతిన పూర్తి చేస్తామ ని స్పష్టం చేశారు.కార్తిక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన గంగా హారతిని స్థానికులు భా రీగా హాజరై దర్శించుకున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఘనంగా జరుపుకున్నా ఇచ్చోడ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఇచ్చోడ మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ నీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల గుండె చప్పుడు రైతుల ఆశ జ్యోతి పేదవాడి కన్నీటి విలువ తెలిసిన ప్రజా నాయకుడు గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేస్తూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి %ూవీజ% చేర్మెన్ కుంరం సత్యవతి కోటేశ్వర్ గారు మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ్ రెడ్డి గారు బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చేర్మెన్ కొత్తూరి లక్ష్మణ్ గారు బోథ్ నియోజకవర్గ మైనారిటీ చేర్మెన్ ముస్తఫా గారు వర్కింగ్ ప్రసిడెంట్ ఆసిఫ్ ఖాన్ గారు జనరల్ సెక్రటరీ చోలే ప్రభాకర్ యూత్ మండల్ అధ్యక్షులు మునేశ్వర్ క్రాంతి కిరణ్ గారు %ూాజూ% వైస్ చేర్మెన్ బద్దం పురుషోత్తం రెడ్డి గారు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్ల గోవర్ధన్ గారు మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు రషీద్ గారు ఆత్మ డైరెక్టర్ శివకాంత్ ఆత్మ డైరెక్టర్ షేక్ గౌస్ %ూవీజ% డైరెక్టర్ బైరీ లచ్చన్న మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్ మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ మాజీ సర్పంచ్ షబ్బీర్ మాజీ %ూవీజ% డైరెక్టర్ కదాం శివాజీ షినియర్ కాంగ్రెస్ నాయకులు మునేశ్వర్ కోటేష్ గారు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ జాదవ్ మాధవ్ ఆశన్న వెంకట్ రెడ్డి వినాయక్ షేక్ ఖుద్దుష్ షేక్ జహీర్ షేక్ హషన్ షేక్ షబ్బీర్ షేక్ మహబూబ్ షేక్ యాకుబ్ హస్సేన్ ఖాన్ భోజ్జ రవి యువ నాయకుడు లక్ష్మణ్ యూత్ నాయకులు నౌషద్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# దేశంలో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం

**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశంలో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం అందింది. దీనికి సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం కీలక ఖనిజాలలో భాగస్వాములమవుతామని వెల్లడి. సింగరేణి విస్తరణలో ఇది ఒక శుభపరిణామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు .ప్రపంచంలోనే వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం తదితర ఉత్పత్తులకు ప్రముఖ దేశంగా పేర్కొనే రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశం సింగరేణి సంస్థను తమ దేశంలో పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం ఘనా దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తో సమావేశమై పలు వ్యాపార అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఘనా దేశ ప్రతినిధి బృందం మాట్లాడుతూ, తమ దేశం లో ఖనిజ రంగంలో పెట్టుబడులకు అవకాశం ఉందని, ఈ విషయంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థకు తాము స్వాగతం పలుకుతున్నామన్నారు. తమ దేశంలో ప్రధానంగా వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్ , లిథియం వంటి పలు ఖనిజాల తవ్వకం, ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతుంటాయని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తుంటామన్నారు. అయితే ఉత్పత్తి పెంచడానికి ఇందుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించడం కోసం వచ్చామని, మైనింగ్ లో ఎంతో అనుభవం ఉన్న సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. తమ దేశంలో బొగ్గు మైనింగ్ కూడా ఉందని, ఇందులోనూ సింగరేణి సహకారాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ, సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా విదేశాల్లో ఇతర ఖనిజాలు, కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ఇప్పటికే నిర్ణయించి ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఘనా దేశంలో కూడా మైనింగ్ జరపటానికి గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కీలక ఖనిజ తవ్వకాలకు




అవకాశం ఉంటే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు . మరో నెల రోజుల్లో ఘనా దేశానికి చెందిన సాంకేతిక బృందం కేంద్ర ప్రభుత్వంతో సమావేశం కానుందని ఆ దేశ ప్రతినిధి బృందం పేర్కొంది. ఆ సమయంలో మరో దఫా సమావేశం కావాల్సిందిగా, అలాగే తమ దేశానికి సింగరేణి బృందాన్ని కూడా పంపించా ల్సిందిగా వారు సీఎండీని కోరారు. దీనిపై సీఎండీ ఎన్. బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి అధికారుల బృందాన్ని పంపిస్తామని తెలిపారు. మొత్తం మీద చూస్తే తొలిసారిగా ఒక ఆఫ్రికా దేశంలో అడుగుపెట్టడానికి సింగరేణి సంస్థ ముంగిటకు అవకాశం వచ్చిందని భావించవచ్చు . ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఘనా దేశ ప్రతినిధి బృందంలో బిజినెస్ కన్సల్టెంట్ అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, ఘనా దేశం తరఫున మాలి దేశ రాయబారి అహ్మద్ ఉమర్ సాండా, ఘనాదేశ అధ్యక్షులు జాన్ సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త మైకేల్ మహామ, ఘనా దేశ స్టాండర్డ్స్ బోర్డ్ ఛైర్మన్ మొగ్తారి హుడు, ఘనా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్యాలయ సీనియర్ కరస్పాండెంట్ అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్, నేషనల్ సెక్యూరిటీ విభాగం అధికారి అంగా మ్వైన్ సైతాసలిఫు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీమతి అగ్యెంకోర్ ఎడ్నా ఈడెం, ఘనా బిజినెస్ హెడ్ శ్రీమతి పరుల్ కక్కర్ పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన రైతులు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 8, (ప్రజా జ్యోతి):** అందరికీ అన్నం పెట్టే రైతన్న ఒక్క సారిగా రోడ్డు ఎక్కాడు. పత్తి రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం నేరడిగొండ మండల కేంద్రము లో జాతీయ రహదా రి - 44 పై పత్తి రైతులు కలిసి రాస్తారోకో నిర్వహించా రు. రోడ్డు పై బైఠాయించి ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేశారు. పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి, సీసీఐ కి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. అ ధిక వర్షాలకు చెడిపోయిన ప త్తిని సైతం ప్రదర్శించారు.ఈ సందర్భంగా పత్తి రైతులను ఆ దుకోవాలని డిమాండ్ చేశారు. పత్తిలో తేమశాతం పేరుతో సీ సీఐ ఇబ్బందులకు గురి చేస్తుం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప త్తిలో 15 నుంచి 20 శాతం కు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం కొ త్తగా తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా సమస్యలు త ప్పడం లేదన్నారు. తక్షణమే క పాస్ కిసాన్ యాప్ రద్దు చే యాలి



అని, తేమశాతాన్ని 12 నుంచి 20 కి పెంచి రైతుల వద్ద ఉన్న పత్తిని కొనుగోలు చేయా లి అని డిమాండ్ చేశారు. ఎక రానికి కేవలం 7 క్వింటాలు మా త్రమే కొనుగోలు చేయాలి అని ఉన్న నిబంధనలు సడలించా లని, ఎకరానికి పత్తి 12 క్విం టాలు చొప్పున కొనుగోలు చే యాలని, తడిసిన ధాన్యము ప్రభుత్వమే కొనుగోలు చేసి రై తులను ఆదుకోవాలని డిమాం డ్ చేశారు. కలేక్టర్ వచ్చే వరకు కదిలేది లేదంటూ భీష్మించుకు ని రోడ్డు పై బైఠాయించారు.ఈ కార్యక్రమంలో రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నా రు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా...

**సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.**



**తాండూర్ నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలువందని తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఈసా. సిరంగి శంకర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరిబాబు . కారుకురి రామచందర్. నాతరు స్వామి పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంభించారు కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నారని మహిళలకు ఉచిత బస్సు మరియు తెల్ల రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ గృహా ల మంజూరు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని సైతం అమలు చేస్తారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని వారన్నారు అనంతరం సభా ప్రాంగణంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి పుట్టినరోజు జరుపుకున్నారు రక్తదానం చేసిన యువకులకు నాయకులు అభినందించారు ఇలాగే యువత ప్రతి కార్యక్రమంలో ముందుండి కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్తూ పార్టీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారుఈరోజు రక్తదాన శిబిరంలో 67 మంది రక్తదానం చేయగా 67 యూనిట్ల రక్తం సేకరించడం జరిగినదని మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ ఇదిరీస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ , కాసర్ల శ్రీనివాస్ , బెల్లంపల్లి డివిజన్ సభ్యులు లక్ష్మీనారాయణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వంశీ ముఖ్య సాగర్. ముడిమడుగుల సురేష్. కురాల శంకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సుమంగళి ఫంక్షనల్ వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు , కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తాండూరు సిఐ దేవయ్య ఆధ్వర్యంలో ఎస్సై కిరణ్ కుమార్ గడ్డి బందోబస్తు నిర్వహించారు,

# సింగరేణి అధికారుల సమస్యలపై సిఎండికి లేక ప్లాంట్ ఈడి కి వినతి పత్రాన్ని అందించిన అధికారులు

**జైపూర్: నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** సింగరేణి సిఎండి కి రాసిన అధికారుల సమస్యల వినతి పత్రాన్ని ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి కి అందించారు,జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లోని అధికారుల సంఘం సెంట్రల్ కమిటి వారి ఆదేశాల మేరకు ఎస్టిపిపి లోని సింగరేణి అధికారులు, వారి సమస్యలపై వినతి పత్రాన్ని రాసి శనివారం ఈడికి సమర్పించారు,ఈ సందర్భంగా సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు, కో ల్ ఇండియా యాజమాన్యం 2022-23 పీఆర్పీ బకాయిలను అలాగే -24 బకాయిలను కూడా చెల్లించారని, సింగరేణి మాత్రం ఇంకా ఇవాల్సి ఉందని తెలిపారు.అలాగే 2007 నుండి 2014 వరకు పెండింగ్ లో ఉన్న సింగరేణి అధికారుల పీఆర్పీ బకాయిలను చెల్లించాలని హై కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వాటిని కూడా త్వరగా చెల్లించాలని అన్నారు.అంతే కాకుండా అధికారుల బదిలీలు మరియు ప్రమోషన్ కి సంబంధించి ఒక పారదర్శక విధానాన్ని రూపొందించాలన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో ఎన్ సి డబ్ల్యూ ఏ కార్మికుల పిల్లలు ఐఐటి ఐఐఎం లో సీటు పొందితే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం మరియు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతున్నదని, కానీ అధికారుల పిల్లలకు అలా ఇవ్వడం లేదని అన్నారు. కాబట్టి ఇక నుండి అధికారుల పిల్లలు ఐఐటి ఐఐఎం లో సీటు పొందితే వారికీ కూడా ఈ ఫీజు రీయింబర్స్మెంట్ మరియు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.అలాగే యాజమాన్యం నుండి పీఆర్పీ బకాయిలకు సంబంధించిన ఖచ్చితమైన ప్రకటన ఈ నెల 24 వ తేది లోపు వేలువడనట్లయితే తేది 24.11.2025 నుండి రిలే నిరాహార దీక్ష లను చేపట్టడం జరుగుతున్నదని తేది 01.12.2025 నుండి వర్క్ టు రూల్ యాక్షన్ చేపడతామన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని కోరుకుంటున్నామని అన్నారు.



## గోదావరి స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతు.



**జన్నారం,నవంబర్8(ప్రజాజ్యోతి):** గోదావరి స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతైన ఘటన మండలంలో చోటుచేసుకుంది.బంధువులు, గోదావరి నదీ స్నానానికి వెళ్లిన వారు తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండల కేంద్రానికి చెందిన ఐరన్ హార్డ్వేర్ యజమాని గుండ లచ్చన్న కు ముగ్గురు కుమారులు,అందులో రెండవ కుమారుడు గుండ శ్రావణ్ కుమార్ నానమ్మ సంవత్సరీకం శుక్రవారం అయిపోవడంతో,శనివారం ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో మండలంలోని బాదంపెల్లి గోదావరి స్నానానికి వెళ్ళాడు.స్నానం చేస్తూ అక్కడే ఉన్న ఒకరిని ఫోటో తీయమని తన ఫోన్ అక్కడున్న వ్యక్తికి ఇచ్చాడు.ఫోటో తీస్తున్న సమయంలో గోదావరి నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం తో ఆ ప్రవాహానికి కొట్టుకుపోతున్న సమయంలో అక్కడే ఉన్న వ్యక్తి అతనిని కాపాడడానికి నదిలో దూకాడు. కాపాడడానికి ఎంత ప్రయత్నం చేసినా కూడా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వీలు కాలేదు.సమాచారం అందుకున్న ఎస్.ఐ గొల్లపెల్లి అనూష ,ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి గల్లంతైన శ్రవణ్ ఆచూకీ కోసం గజ ఈతగాలతో గాలింపు చేపట్టారు.సాయంత్రం వరకు గాలింపు చేపట్టిన దొరకకపోవడంతో వెనుదిరిగారు.మళ్లీ ఆదివారం ఉదయం గాలింపు చర్యలు చేపడతామని ఎస్.ఐ అనూష తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అసెంబ్లీ ప్రచారం లో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు,మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం లో పాల్గొన్నారు . అసెంబ్లీ పరిధిలో, షేక్ పేట్ డివిజన్లో గల బూత్ నెంబర్ 14, సీతానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కమలం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు . రఘునాథ్ వెరబెల్లి తో పట్టు మంచిర్యాల జిల్లా నాయకులు కోటపల్లి మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య, వేమనపల్లి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల చరణ్ రాజ్ , స్థానిక సీతానగర్ కాలనీ నాయకులు రాజేష్, బాలకృష్ణ, మహేందర్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**రామకృష్ణాపూర్, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు హనుమాన్ నగర్ లో జనరల్ ఫండ్ 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీపీరోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. 50 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డు పనులను గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, పుల్లూరి కళ్యాణ్, ఎర్రబెల్లి రాజేష్, కుర్మ సురేందర్, స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిధుల లేమి కారణంగా సిసి రోడ్డు మొత్తం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, టెంపుల్ ప్రహరీ నిర్మాణం కోసం ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

# ఒప్పంద కార్మికులకు 50 లక్షల ప్రమాద బీమా ,సింగరేణి ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయండి

✦ ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి ✦ సింగరేణిలో మొదలు పెట్టిన బీమా

**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ఒప్పంద కార్మికులకు 50 లక్షల ప్రమాద బీమా, సింగరేణి ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయాలని ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి చేశారు .వీటిని సింగరేణిలో మొదలు పెట్టినట్లు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని, ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్ లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ తాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. “ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా 1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి 40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించామని, ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం 50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సురెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ఇప్పటికే కోలిండియాలోనూ




అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, శ్రీమతి రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, శ్రీమతి వాణి, శ్రీమతి మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారుల బదిలీలు

**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న పర్సనల్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులను బదిలీ చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేట్ ఎస్ఎస్బి లో డిఎం గా పనిచేస్తున్న డీజీఎం చేటి అశోక్ ను మందమర్రి ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ కు బదిలీ అయ్యారు. షాప్ కార్పొరేట్ లో పనిచేస్తున్న డీజిఎం కె ప్రకాష్ రావు కార్పొరేట్ రిక్రూట్మెంట్ సెల్లుకు, మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ సల్ల శ్యాంసుందర్ భూపాలపల్లి ఏరియా కు, భూపాల్ పల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ కే మారుతి బెల్లంపల్లి ఏరియాకు, మందమర్రి ఏరియా డివైపిఎం ఎండి ఆసిఫ్ రామగుండం మూడవ ఏరియా కు, ఇక్కడ పనిచేస్తున్న డివైపిఎం వి సునీల్ ప్రసాద్ మందమర్రి ఏరియా కు బదిలీ అయ్యారు. శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి కాంతారావు కార్పొరేట్ రిక్రూట్మెంట్ సెల్లుకు, కార్పొరేట్ షాప్ లో పనిచేస్తున్న సీనియర్ పిఓ భానోత్ రాము మణుగూరు ఏరియాకు, మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న సీనియర్ పిఓ వి రామేశ్వరరావు భూపాలపల్లి ఏరియాకు, కొత్తగూడెం జేవిఆర్ ఓసి 2 లో పనిచేస్తున్న సీనియర్ పిఓ కే దేవదాస్ కార్పొరేట్ డి ఎం ఎస్ ఎస్ బి కి, భూపాల్ పల్లి కేటీకే ఓసీ లో పని చేస్తున్న సీనియర్ పిఓపి ప్రశాంత్ శ్రీరాంపూర్ ఏరియాకు, రామగుండం టు ఏరియాలో పనిచేస్తున్న సీనియర్ పిఓ ఎస్ సదన్ భూపాల్ పల్లి ఏరియాకు, మణుగూరు లో పనిచేస్తున్న సీనియర్ పిఓ డి నరేష్ అదే ఏరియాలోని ఎన్ఓసి డిపార్ట్మెంట్ కు, ఎంవోసీ మణుగూరులో పనిచేస్తున్న మేనేజ్మెంట్ ట్రైనీ సిహెచ్ సాయి శ్వేత కొత్తగూడెం ఏరియా కిష్టారం ఓసి కి, ఇక్కడ పనిచేస్తున్న వెల్ఫేర్ ఆఫీసర్ ట్రీని కే శ్రీనివాస్ ను కొత్తగూడెం ఏరియా జెవిఆర్ ఓసీటుకు బదిలీ అయ్యారు. వీరంతా ఈనెల 14వ తేదీలోగా వారు బదిలీ అయిన ప్రాంతాల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుందని జిఎం పర్సనల్ అండ్ ఆర్ సి తన ఉత్తర్వులో లో తెలిపారు .

# కొండపల్లి గ్రామ యువకులకు కబడ్డీ జెర్సీలను అందజేసిన బీజేపీ యువ నాయకుడు పళ్ళెం పురుషోత్తం.

**చింతలమానేపల్లి:నవంబర్ 08,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని కొండపల్లి గ్రామ యువకులకు, సిర్పూర్ (టీ) శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పై ఉన్న అభిమానంతో ఎమ్మెల్యే ఫోటోతో,అభిమాని అయిన పళ్ళెం పురుషోత్తం పోటో జెర్సీలపై ప్రింట్ చేసి యువకులకు అందజేశారు. అనంతరం యువకులు మాట్లాడుతూ మాకు చాలా ఆనందంగా, ఉత్సాహంగా ఉందని, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, యువకుల తరఫున క్రీడా కారులకు ప్రోత్సాహకం అందించడం చాలా సంతోషంగా ఉందని యువకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ...







**తాండూర్ నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** తాండూరు మండలం మాదారం టౌన్షిప్ లోని ఐఎన్టీయు సి కార్యాలయంలో శనివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాడం జరిగింది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సూరం రవీందర్ రెడ్డి . ఎస్ మహేందర్ రావు . పేరం శ్రీనివాస్ . గట్టు మురళీధర్ రావు నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.అనంతరం టౌన్షిప్ నుండి ఐబీ కేంద్రం వరకు పెద్ద ఎత్తున మోటార్ బైకు ర్యాలీ నిర్వహించారు ఐబీ కేంద్రంలో బాణ సంచాలతో పెద్ద ఎత్తున జై రేవంత్ రెడ్డి అన్న అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఐబి కేంద్రంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు సాధించిన వారికి పూలమాలలు శాలువాలతో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. గతంలో సింగరేణి సంస్థలు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకులను కూడా సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఆకర్షితులై ఈరోజు కొంతమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కన్వాయేసి ఆహ్వానించడం జరిగింది... ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు...



# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి ఘనంగా జరుకున్నారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం లు మాట్లాడుతూ ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. గత రెండు సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నాయని, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, రేవంత్ రెడ్డి సహకారంతో క్యాతనపల్లి మున్సిపాలిటీలో డ్రైన్స్, సిసి రోడ్ పనులను పూర్తి చేస్తున్నారని రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, మెట్ట సుధాకర్, గోపు రాజం, లాడెన్, నీలం శ్రీనివాస్ గౌడ్, మారెపల్లి రాజయ్య, గోపతి బానేష్, బత్తుల వేణు, కురుమ సురేందర్, నక్క శీను, కుదర రామస్వామి, నరేష్, బత్తుల శీను, కనుకుంట్ల కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్ సాయి, బోనగిరి రవీందర్, మొకినపల్లి రామకృష్ణ, మహిళా నాయకురాలు శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

### పత్తి కుప్పలు మంటల్లో ఆహుతి-లక్షల రూపాయల నష్టం

**ఆసిఫాబాద్, నవంబర్ 8 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని బీడీ కళాశాల సమీపంలో ఉన్న ఆర్ఎస్ జిన్నింగ్ మిల్లో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మిల్లులో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగి నిల్వ ఉన్న పత్తి కుప్పలకు నిప్పు అంటుకుంది. క్షణాల్లో మంటలు వ్యాపించి మిల్ పరిసర ప్రాంతమంతా పొగతో కమ్ముకుంది. అగ్నిని గమనించిన సిబ్బంది, స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఆసిఫాబాద్ అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. రెండు ఫైర్ టెండర్లు మంటలను నియంత్రించడానికి సుమారు గంటపాటు శ్రమించాయి. పత్తి కుప్పలు పూర్తిగా దగ్ధమవడంతో లక్షల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా. అయితే మంటల సమయంలో ఎవరూ గాయపడకపోవడం ఊరట కలిగించింది. ప్రమాదానికి కారణం వెంటనే తెలియరాలేదు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.



# సింగరేణి కార్మికులు సమస్యలపై యాజమాన్యం యాజమాన్యం ఉదాసీన వైఖరి

- గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు
- శ్రీరాంపూర్ జీఎం కార్యాలయాన్ని ముట్టడించిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు

**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి కార్మికులు సమస్యలపై యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన యాజమాన్యం ఉదాసీన వైఖరిని అవలంబిస్తుందని యాజమాన్య మొండి వైఖరి అవలంబిస్తుందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ ఏఐటియుసి యూనియన్ నాయకులు ఆరోపించారు .సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడించి అనంతరం జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదాలు మాట్లడారు. సింగరేణి కార్మికులు సమస్యలపై యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన యాజమాన్యం ఉదాసీన వైఖరిని అవలంబిస్తుందని యాజమాన్య మొండి వైఖరి అవలంబిస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పాత విధానంలోనే ఇన్వాల్డేషన్ నిర్వహించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు అందించాలన్నారు. సింగరేణి ఉద్యోగుల సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కార్మికుల పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్సు కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని, వీకే కోల్మైన్, జెకె ఎక్స్టెన్షన్ ఓసీలను పర్మనెంట్ ఉద్యోగులతో నడపాలని, మారుపేరులతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి విజిలెన్స్ వారి ద్వారా విచారణ జరిపి పెండింగ్లో ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్ళీ అవకాశం




కల్పించాలని, డిసిప్లినరీ చర్య కోసం 150 మాస్టర్లు చేయాలని సర్కులను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలన్నారు . ఓవర్మన్ పాసైన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లమా హోల్డర్లకు గవర్నమెంట్ ప్రమోషన్ కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్రుతం చేస్తామని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, నాగభూషణం, గండి సతీష్ ప్రసాద్ రెడ్డి గొర్రె నర్సయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శిలు దాడి రాజయ్య, మురళి చౌదరి, మోతే లచ్చన్న, సంఘం సదానందం, మారపల్లి సారయ్య, గుణిగంటి నర్సింగ్ రావు, ఆకుల లక్ష్మణ్, నవీన్ రెడ్డి, అడ్డు శ్రీకాంత్, సదానందం, ఎడ్ల సమ్మయ్య, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆ ఇద్దరి మధ్య నలిగిపోతున్న దళితులు





**వాంకిడి,నవంబర్ 08(,ప్రజాజ్యోతి ):** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోవాంకిడి మండలం లోని బంబర గ్రామ పంచాయతీలోని ఎస్సి వాడ లోని డ్రైనేజి వ్యవస్థ దారుణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అది తీవ్రమై పీడిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంబారా ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామస్తులు రోజురోజుకు గండంగా ఇబ్బంది పడుతున్న తమని ఎవరు పట్టించుకోకుండా ఉన్నారని ఇది దళితులపై చిన్నచూపు అని తెలిపారు. ఆ ఇద్దరి నాయకుల పోరుతో డ్రైనేజీలు, పెరడీలో మురుగు నీరు బూజులు కలర్లు మారి చెప్పారాని విధంగా తమని కృంగిపోయెలా చేస్తోందని కన్నీటి పర్యంతం అయ్యారు. పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఇది అనేక రోజులుగా ప్రజలు దుర్వాసనతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం..వర్షాలు వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు రావడంతో మూడు గత రోజులు పాటు నీళ్లలోనే ఉన్నమన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రైనేజీల కోసం రాస్తారోకో చేసామన్నారు. అప్పుడు అధికారులు వచ్చి వర్షాలు తగ్గిన వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు డ్రైనేజీ పనులు ప్రారంభించకపోగా మానవత్వం లేదన్నారు. డ్రైనేజీలో నిలువ ఉన్న నీళ్లను కూడా పారద్రోలడం లేదన్నారు. మరమ్మత్తులు చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయక పోవడంతో కొందరు జ్వరలతో ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. స్థానిక పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు చెప్పిన కాళ్ళవేళ్ళ పడి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డ్రైనేజి కాల్వ వెంట పిచ్చి మొక్కలు అనేకంగా పెరిగి ఉన్నాయన్నారు. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే భయపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు, కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**లక్షెట్టిపేట,నవంబర్ 8(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక విశ్రాంత భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి,సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడు, ప్రజాసేవకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు కలిగిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత ముందుకు సాగుతుందని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీయే మెంబెర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేల సత్తన్న, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, మోత్కూరి వెంకటస్వామి గౌడ్, దేవేందర్ రెడ్డి, గుత్తికొండ శ్రీధర్, అమీర్, బుద్దేవా, గోపతి రమేష్, రాజు, మల్యాల శివ, ఉత్కురి రవీందర్, పెట్టెం శ్రీనివాస్, రంజిత్ సింగ్, స్థానిక కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బారేగూడ గ్రామం లో చేతి పంపులు [బోరింగులు ].మరమ్మత్తు చేసి నీళ్ల దాహం తీర్చండి.

**గ్రామస్తుల ఆవేదన..**



**చింతల మానేపల్లి :నవంబర్ 08,(ప్రజాజ్యోతి ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బారేగూడ జీపీ లో త్రాగునీళ్ల కష్టాలుఉన్నాయని గ్రామస్తులు మీడియా ఆశ్రయించి మాట్లాడుతూ గ్రామంలో బోర్లు చెడిపోయి ఉన్నాయని, మిషన్ భగీరధి నీళ్ల రావడం లేదని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, కార్యదర్శికి, ఎంపీడీఓ కు విన్నవించిన చేతి పంపులు, బోరింగులు, మిషన్ భగీరది నీళ్లు కూడా రావటంలేదని పలు మార్లు అధికారులకు చెప్పి విసిగిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 5నెలలనుండి బోరింగ్లూ విజయ ఇంటివద్ద, ఎక్స్ రోడ్డు వద్ద, భాస్కర్ ఎస్సి వాడవద్ద అదేవిదంగా చాలా చోట్ల చెడిపోయి ఉన్నాయని, నీళ్ల వాళ్ళు ఇబ్బందులు పడుతున్నమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా బారేగూడ గ్రామానికి చేతిపంపులు మరమ్మత్తు చెసి, ఆదేవిదంగా మిషన్ భగీరది నీళ్లు సరఫరా ప్రతి రోజు చేయాలని, త్రాగునీళ్ల కష్టాలు తీర్చాలని వేడుకొంటున్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర

- ✦ అధికారంలోకి వచ్చేది బీసీ రాజ్యాధికార పార్టీనే
- ✦ మహేష్ వర్మ,టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు



**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రానున్న కాలంలో తెలంగాణా లో అధికారంలోకి వచ్చేది బీసీ రాజ్యాధికార పార్టీ అని మంచిర్యాల జిల్లా రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు .మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మహేష్ వర్మ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్, జిల్లా నాయకులు గ్రామ పర్యటనలు మొదలు పెట్టారు. అగ్రవర్ణాల రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఇంటి నుంచే ఈ చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహేష్ వర్మ తెలిపారు. అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యానికి, వారి ఆగడాలకు బలి అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, నాయకులకు ధైర్యం అందించేందుకు, అగ్రవర్ణ రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్ కి రాజకీయ సమాధులు కడతామని మహేష్ వర్మ అన్నారు. వేమనపల్లి మండలంలోని 33 గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు, పడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తుందని, మండలంలో ఉన్న స్థానిక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల నాయకులకు , పార్టీలకు భయపడేది లేదన్నారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించే దిశగా జిల్లాలో పనిచేస్తుందని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు, రానున్న రోజుల్లో ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేసి అగ్రవర్ణాల పార్టీలను ఒడ గొట్టి, బహుజనుల రాజ్యాధికారం సాధించే విధంగా తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్, జిల్లా నాయకులు బందారు చిరంజీవి, దాస్యపు దీపక్, పడాల శివతేజ , తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు హనుమాన్ నగర్ లో జనరల్ ఫండ్ 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. 50 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డు పనులను గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, పుల్లూరి కళ్యాణ్, ఎర్రబెల్లి రాజేష్, కుర్మ సురేందర్, స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిధుల లేమి కారణంగా సిసి రోడ్డు మొత్తం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, టెంపుల్ ప్రహరీ నిర్మాణం కోసం ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

# ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడే రేవంత్ రెడ్డి.

**డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు**

**డీసీసీ అధ్యక్షుల నివాసం ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**ఆసిఫాబాద్, నవంబర్ 8 ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు నివాసంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వప్రసాద్ రావు కేక్ కట్ చేసి, పార్టీ కార్యకర్తలతో కలిసి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడే రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల చరణ్,యువనాయకుడు దీపక్ మునర్ ,యం బాలు అసిఫ్ అలీ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డ్ రాజీవ్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసా



**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల పట్టణం ఒకటో వార్డ్ రాజీవ్ నగర్ తెలంగాణనగర్ శ్రీ శివ పంచాయతన సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఏడు గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 8, ఫిబ్రవరి, 2025 నుంచి ప్రారంభించి ఈ నెల 8 వరకు 40 వారాల పటు మంచిర్యాల హిందూ పరిషత్ వాళ్ళు ఆలయ కమిటీ వారు భక్తులు ఆలయ ప్రధాన పూజారి అందరు కలిసి హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి చేశారు.

# ప్రజలు సరి అయిన డాక్టర్ల దగ్గరకు వెళ్లి ట్రీట్ మెంట్ తీసుకోగలరు

+ తాను అందుబాటులో ఉండటం లేదనే దాంట్లో వాస్తవం లేదు
+ మంచిర్యాల ఏమ్స్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన
+ " ఇలిజరో "టెక్ నిక్ తో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని నడిచేలా ఆర్థోపెడిక్ వైద్య చికిత్స




**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఏమ్స్ ఆసుపత్రి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన అరుదైన ఆపరేషన్ చేసి సాఫ్ట్ వేర్ ఉద్యోగి నడిచేలా లాగ చేశారు .ప్రమాదం లో ఎడమకాలు కు తీవ్రంగా దెబ్బలు తాకి ఇక జీవితం లో నడవడానికి అవకాశం తనకు లేదని భావిస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగిని నడిచేలా ఆర్థోపెడిక్ వైద్య చికిత్స చేసి తనకు తానె నడవగలిగేల చేసి ఆయనకు మనోధైర్యాన్ని నింపారు సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన. ఈ విషయం పై శనివారం మంచిర్యాల లోని ఏమ్స్ ఆసుపత్రి లో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన విలేఖరుల సమావేశం లో మాట్లడుతూ పలు విషయాలను తెలిపారు .మంచిర్యాల గర్మిల్ల కు చెందిన ఎం.డి హాజీ (25) సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా వర్క్ ఫ్రమ్ హోమ్ పంపనిచేస్తున్నాడు .నాలుగు నెలల క్రితం వాహనం వెళుతూ గోదావరిఖని బ్రిడ్జి పద్ద ప్రమాదం లో గాయపడగా అతని ఎడమ కాలు ఫ్రాక్చర్ అయింది . గాయపడిన హాజీ ని అంబులెన్స్ వారు తప్పు దారి పట్టించి వేరే వారికి తెలిసిన ఆసుపత్రిలో చేర్పించారు .అక్కడ సర్జరీ చేయగా అక్కడ పేషంట్ కాలుకు ఇన్ఫెక్షన్ కావడం తో ఆ ఆసుపత్రి నుంచి హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతలోని ఆసుపత్రులలో ట్రీట్ మెంట్ తీసుకున్న పలితం లేక పోవడం తో ఇక్కడ తమ ఏమ్స్ ఆసుపత్రి కి ట్రీట్మెంట్ కోసం రావడం జరిగిందని " ఇలిజరో "టెక్ నిక్ తోటి సర్జరి చేసి కాలును బాగు చేసి నడిపించడం జరిగిందని తెలిపారు .ఈ పేషంట్ వాస్తవంగా తమ ఆసుపత్రికి ఆక్సిడెంట్ జరిగిన రోజు రావాల్సి ఉండగా డాక్టర్ (తాను ) లేదని చెప్పి అతన్ని, వారి కుటుంభ సభ్యులను మిస్ లీడ్ చేసి వేరే ఆసుపత్రి లో అనగా సంబధిత డాక్టర్ లేని ఆసుపత్రికి తీసుకెళ్లారని, అక్కడ "ఆన్ కాల్" డాక్టర్ తో పేషంట్ కు సర్జరీ చేశారని తెలిపారు. అలాగే నేడు ఇంకో పేషంట్ కూడా ఇలాంటి పరిస్థితి లను ఎదురుకుని తమ ఆసుపత్రికి రావడం జరిగిందని , ఈ పేషంట్ కూడా వేరే ఆసుపత్రికి వెళితే అక్కడ డాక్టర్ లేకున్నా ట్రీట్మెంట్ ఇచ్చారని తెలిపారు . ఈ సంఘటనలు అన్ని కొంతమంది మిస్ లీడింగ్ ది పబ్లిక్ అని , సరి అయిన డాక్టర్ , సరి అయిన వైద్యం పేషంట్ లకు అందకుండా ఇందులో కొంత మంది అంబులెన్స్ వారు, కొంత మంది నకిలీ ఆర్ ఎం పి డాక్టర్లు, కొంత మంది ఇన్సూరెన్స్ వారు, కొంతమంది ఆటో వాలాలు చేస్తున్న తతంగమని అన్ ప్రొఫెస్సనల్ ఆసుపత్రులకు తీసుకెళ్ళి ప్రజలపైన సర్జరి ఫెయిల్ కావడానికి కారణం అవుతున్నారు, అలాగే ఆర్థిక భారం పడుతున్నదని ,మానసికంగా, శారీరకంగా వారు ఇబ్బందుకు గురి అవుతున్నారని తెలిపారు . తాను ఈ సందర్భంగా మంచిర్యాల్ ప్రజలకే కాకుండా, చుట్టు ప్రక్కల ప్రజలకు తన మనవి ఏమిటంటే " నేను శ్రీనివాస్ ఎగ్గన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ గా ఈ ఆసుపత్రిలో అన్ని రోజులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటున్నానని, తాను అందుబాటులో ఉండటం లేదనే ప్రచారం లో వాస్తవం లేదని ఇలాంటి ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరాతూ , స్పష్టం చేశారు .ఎప్పుడైనా శని,ఆది వారాల్లో మెడికల్ కౌన్సిల్ పని మీద లేద ఇతర పని మీద ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడం జరుగుతున్నదని డాక్టర్ వివరించారు . ఇతర ఆసుపత్రులకు వెళితే అక్కడ ప్రొఫెషనల్స్ గురించి వైద్య పరంగా తెలుసుకుని పూర్తి అవగాహనతో వెళ్ళాలని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన తెలిపారు .

**తనకు జీవితం మీద ఆశ కలిపించారు %-%పేషంట్ ఖాజీ**

ఈ సమావేశం లోనే పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఖాజీ కూడా మాట్లడారు . ఇతర ఆసుపత్రుల లో తెరిగి సర్జన్ అయిన కూడా నడవలేని పరిస్తితి లో ఆందోళనకు గురి అయ్యాయని, ఇక్కడ ఎయిమ్స్ లో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన ఆద్వర్యం లో తనకు ట్రీట్ మెంట్ సరిగా జరగడంతో తాను పూర్తిగా నడుస్తున్నట్లు తెలిపారు. తనకు జీవితం మీద ఆశ కలిపించారన్నారు . అంతే కాదు ఎవరి సహాయం లేకుండా నడిచి చూపించారు . ఈ సందర్భంగా సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ శ్రీనివాస్ ఎగ్గన కు ధన్యవాదాలు తెలిపారు .

# రైతుల సమస్యలపై ఆసిఫాబాద్‌లో జిల్లాస్థాయి సమావేశం



**ఆసిఫాబాద్ నవంబర్ 08 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలోని అఖిల భారత మాలి సంక్షేమ సంఘం భవనంలో శనివారం రైతు హక్కుల పోరాట సమితి (రైతు సమితి) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా: కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలని రైతుల వద్ద ఉన్న ఉత్పత్తులను పూర్తిగా కొనుగోలు చేయాలని, ఏవైనా నిబంధనలు విధించరాదు. దళారీ వ్యవస్థను రద్దు చేయాలని. తేమశాతం 12% నుండి 20% సడలింపు ఇవ్వాలని. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయి రైతు జేఏసీ (జిల్లా అగ్రకార్మిక కమిటీ) ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని, 10.11.2025 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాస్థాయి ముఖ్య రైతుల సమావేశం ఏర్పాటు చేయబడినట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ కమిటీని ఎన్నిక చేయడం జరుగుతుంది. అనంతరం భవిష్యత్తులో ఉద్యమ చర్యలను ప్రణాళికాబద్ధంగా ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రేగుంట కేశవరావు మాదిగ, రూప్పు రమేష్, నాగోష శంకర్, బొట్టుపల్లి జయరాం, ఇందూరి తిరుపతి, పష్టం అంజన్న, వైరాగడ మారుతి పటేల్, గురునులే మెంగాజీ, మోర్లే తిరుపతి, కావుడే దత్తు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మూర్చ వ్యాధి వచ్చి వ్యక్తి మృతి



**జైపూర్: నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** మూర్చ వ్యాధి వచ్చి అంబల్ల రవీందర్ (36)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని ఏ ఎస్ ఐ బాలయ్య తెలిపారు,జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన మృతుడు నవంబర్ 6న కుటుంబ సభ్యులకు తెలియకుండా పశువులు తినే గడ్డిని తీసుకు రావాలని పొలాల చిట్ట చివరకు వెళ్ళాడు, మృతుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు వెతుకుతూ ఉండగా శనివారం 8న పొలాల మధ్య చివరి ప్రాంతంలో మూర్చ వ్యాధి వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడని ఏఎస్ఐ బాలయ్య తెలిపారు.మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బదిలీ పై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం..



**మందమర్రి, నవంబర్ 08(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ను శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఏరియాలో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన ఎస్.శ్యాంసుందర్ మందమర్రి ఏరియా నుండి బదిలీ పై భూపాలపల్లికి వెళ్తున్న సందర్భంగా ఏరియాలోని గనుల సంక్షేమ అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని డి.వై.పి.ఎం.లు, సీనియర్ పి.ఓ.లు, పర్సనల్ ఓ.ఎస్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జ్ఞాపికను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.శ్యాంసుందర్ మాట్లాడుతు ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు. విధి నిర్వహణలో మనం చేసే పనిని బాధ్యతగా చేయాలని సూచించారు. అనంతరం డి.వై.పి.ఎంలు, సీనియర్ పి.ఓ.లు, గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ ఓ.ఎస్, డిపార్ట్మెంట్ సిబ్బంది మాట్లాడుతు శ్యాంసుందర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.వై.పి.ఎం. ఆసిఫ్, ఎస్.ఆర్.పి.ఓ సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్, వంశీ, భార్గవ్, జీసు, మదర్ సాబ్, సందీప్, సంక్షేమ అధికారి రవళి, పర్సనల్ డిపార్ట్మెంట్ ఓ.ఎస్ రాజలింగు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తరలి వచ్చిన భక్తులు

+ భారీగా తరలి వచ్చిన భక్తుల + వ్రతాలు ఆచరించిన 507మంది దంపతులు

**దండేపల్లి,నవంబర్ 8(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ది చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. రెండవ శనివారం హాలిడే కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 507 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



# అన్ని రకాల వ్యాక్సిన్‌లను అందుబాటులో ఉంచుకోవాలి

✦ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత

**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఆ గ్రామాల్లోని పిల్లల వివరములను సేకరించి ఉంచుకోవాలని అన్ని రకాల వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచుకుంటూ వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఓపిక తల్లులకు అవగాహన కలిగిస్తూ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత కోరారు . అదేవిధంగా మళ్ళీ ఏ రోజున టీకా తీసుకోవాలని తెలియజేయాలని ఆదేశించినారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత శనివారం సుందరయ్య కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవుట్ రీచ్ టీకాల కార్యక్రమాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు జారీ చేశారు . జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఉప కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలు బుధవారం రోజున ఉప కేంద్రంలో శనివారం రోజున గ్రామాలలో జాతీయ టీకా కార్యక్రమాలు చేపట్టాలని దీని కోసం ముందస్తుగా జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా జిల్లాను అన్ని జిల్లాల్లో మాదిరిగా ముందు



ఉంచాలని అన్ని రకాల టార్గెట్లను పూర్తి చేయాలన్నారు . ముఖ్యంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, వ్యాక్సిన్ క్యారియర్ను శుభ్రంగా ఉంచడము ఐస్ ప్యాక్లను సరిగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, చిన్నపిల్లలు నవజాతి నవజాత శిశువులకు టీకాలు ఇస్తున్నందున జాగ్రత్తగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు ముఖ్యంగా జిల్లాలో టీకాల పైన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పాల్గొంటున్న బుక్క వెంకటేశ్వర్లు జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# 2025 నవంబర్ 23న ఉట్నూర్ లో నిర్వహించే ఆదివాసుల ధర్మ యుద్ధం బహిరంగ సభను జయప్రదం చేయండి

ఆదివాసుల ధర్మయుద్ధం వాల్ పోస్టర్స్
విడుదల చేసిన ఆదివాసి నాయకులు....

**చింతలమానేపల్లి:నవంబర్ 08,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఉట్నూర్‌లో జరిగే ధర్మ యుద్ధం బహిరంగ సభ లో ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదం తో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తూన్నా ఆదివాసీ సమాసం వలస వచ్చిన లంబాలను STజాబితా నుండి తొలిగించలానే,ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని,, తలమడుగు మండలం పునాగూడ రాయి సేంటర్ సార్మేడి సిడం మాదవ్ చేతుల మీద వల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రతి ఆదివాసీ గుడాలలో ప్రచారం నిర్వహించి జరిగే ఆదివాసీ ధర్మ యుద్ధం సభ పాల్గొనాలని తుడుం దెబ్బ జిల్లా ఆధ్యక్షులు పేందోర్ దాదిరావు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని, మీ మండలం నుంచి కూడా ప్రతి ఆదివాసీ గుడాల నుంచి ప్రజలు తరలి విచ్చేసి విజయవంతం చేయాలని, ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ గా



పేరు పొందిందని, అలాంటిది ఉట్నూర్ సభకు భారీ నుంచి అతి భారీగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని,ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ఆధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పూసం ఇశ్రుఆదివాసి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, కుంరం జ్ఞానేశ్వర్ తుడుందెబ్బ ఆదిలాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాల పోచన్న తుడుందెబ్బ తలమడుగు అధ్యక్షులు మండల సార్ మేడి సిడం మాధవ్ అడే శంకర్.కత్లే గణపథ్.కుమ్ర చత్రపతి.కుంర దేవ్రావ్ .కుమ్రా సీతారాం సమస్త గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# దేశంలో మహిళలపై అనేక రకాలహత్యాచారాలు,దోపిడీలు హత్యలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించడం లేదని అలాంటి పరిస్థితుల్లో పోరాటం చేస్తాం

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు
మమతా రానా కాజల్ మండల్

**సిర్పూర్ (టి) నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గం కాగజ్నగర్ మండలంలోని బసంత్ నగర్, విలేజ్ నెంబర్ 12లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సం ఘం ఆధ్వర్యంలో నూతన మం డల కమిటీ ఏర్పాటు చేసి అట్టి సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మమతా రానా,కాజల్ మండల్ మాట్లా డుతూ! దేశంలో రోజురోజుకు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.మహిళల పై అనేక రకాల అత్యాచారాలు, హత్యలు,దోపిడీలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడంలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. మహిళలకు లేనిపక్షంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజులలో అనేక పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం అధ్యక్షు రాలుగా మినోతి మండల్, కార్యదర్శులుగా వినతి బరుమన్, మీనూ మండల్, సుచిత్ర, సులత భరోను తదితరులు పాల్గొన్నారు.





# టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు

**జైపూర్: నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను శనివారం టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు,జిల్లాలోని టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంచిర్యాల జిల్లా టిఎన్జీవో పక్షాన జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు, తెలంగాణ అభివృద్ధి కొరకు ఉద్యోగులందరూ కృషి చేస్తామని అన్నారు,

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వాంకిడి.నవంబర్ 08(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ముందుగా మిఠాయిలు పంచుకుంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయుకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి లో ముందుకు సాగుతుంది అని అన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళతో సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చెయ్యాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, సీనియర్ నాయకులు కొబ్రాగ డే విలాస్, మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కార్ పేంటు, పోర్ల శంకర్, మహేష్, కొలె పత్రు, కినక సోము, కృష్ణ, సామల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో అధికారులకు బదిలీలో సర్వసాధారణం,వారి సేవలను గుర్తు పెట్టుకోవాలి

✦ శ్రీరాంపూర్ జి.ఎం .శ్రీనివాస్

✦ బదిలీ పై వెళుతున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కాంతారావుకు ఘన సన్మానం



**మంచిర్యాల ,8,నవంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణిలో అధికారులకు బదిలీలు సర్వసాధారణమని అయితే అధికారులు పనిచేసిన చోట తీసుకున్న నిర్ణయాలు, చేసిన సేవలు మరువరానివని, వారి సేవలను గుర్తు పెట్టుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ గనులగనుల్లో సంక్షేమ అధికారిగా, ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లో సుధీర్ కాలం సేవలు అందించి కొత్తగూడెం ఏరియాకు శనివారం బదిలీపై వెళ్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కాంతారావుకు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆత్మీయ వీడుకోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంక్షేమ అధికారిగా కాంతారావుసింగరేణి ఉద్యోగులకు సలహాలు, సహకారం అందిస్తూ చేసిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణిలో పర్సనల్ డిపార్ట్మెంట్ అనేది గుండెకాయ లాంటిదని, అందులో పని చేసే సంక్షేమ అధికారులు కార్మికులకు సంబంధించిన ప్రతి విషయంలో సలహాలు ఇస్తూ, సంస్థ అభివృద్ధి పట్ల కృషి చేస్తుంటారని తెలిపారు. సీనియార్ పర్సనల్ ఆఫీసర్ కాంతారావు కూడా ఈ డిపార్ట్మెంట్ లోని ఏటిపిసిఎల్ లో పదవీ విరమణ పొందిన తర్వాత వారికి రావలసిన బెనిఫిట్స్ అనగా గ్రాట్యుటి, పెన్షన్ సీఎంపిఎఫ్ తదితర బెనిఫిట్స్ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు త్వరగా సెటిల్మెంట్ అయ్యేలా తన సిబ్బందికి కూడా సలహాలు ఇస్తూ తన వంతు చేసిన కృషి గొప్ప విషయమాన్నారు. ఏది ఏమైనా కూడా సింగరేణిలో అధికారులకు బదిలీలు సర్వసాధారణమైన విషయమని బదిలీ అయిన చోట తప్పక వెళ్ళవలసిందేనని, అక్కడ కూడా కాంతారావు నిబద్ధతగా పనిచేస్తూ సంస్థకు పేరు తేవాలని కోరారు. అనంతరం బదిలీపై వెళ్తున్న కాంతారావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పర్సనల్ డిపార్ట్మెంటు అధికారులు సిబ్బంది కూడా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కాంతారావుకు బొకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, పర్సనల్ డిపార్ట్మెంటు డిజిఎం అనీల్ కుమార్, డిపార్ట్మెంట్ లోని ఇతర పర్సనల్ అధికారులు, గుర్తింపు సంఘం ఏరియా కార్యదర్శి బాజీ సైదా, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది సత్యనారాయణ, కే శ్రీధర్, ఎం శ్రీనివాస్, సురేష్, రాజేష్, టి శ్రీనివాస్, ఎస్ స్వామి , కల్యాణి, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు. సుదీర్ఘ కాలంగా శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేసే బదిలీపై కొత్త గూడెం ఏరియాకి వెళుతున్న కాంతారావును శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

# చెరువు తూముకు రైతుల మరమ్మత్తులు..

- అధికారులు స్పందించకపోవడంతో రైతుల శ్రమదానం

**చెన్నూరు నవంబర్ 08(ప్రజాజ్యోతి):** ఇరిగేషన్ శాఖ అనేది ఉందా లేదా అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్ది రోజులుగా చెన్నూరు మండలం ఆస్నాద్ గ్రామంలోని కమ్మల కుంట చెరువు తూము తెగి చెరువులోని నీరు వృధాగా పోతుండగా సంబంధిత అధికారులకు సమాచారం అందించినా స్పందించకపోవడంతో గ్రామ రైతులే శనివారం రోజున తూము మరమ్మతులు నిర్వహించినట్లుగా ఫోటోలు సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొట్టగా అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఇలాకాలో ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని, పాలన గాలికి వదిలేయడంతోనే ఆయా ప్రభుత్వ శాఖల్లోని అధికారులు ఇలాంటి తీరును ప్రదర్శిస్తూ మంత్రికి అపకీర్తి తీసుకువస్తున్నారని ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి నియోజకవర్గంపై దృష్టి సారించి ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన బంధం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమ్మ శ్రీకాంత్

**సిర్పూర్ (టి) నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని కాగదర్ మండలానికి చెందిన బం ధం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమ్మ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదా నం చేశారు. ఆసిఫాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పటల్ లో గర్భిణీ స్త్రీ కి ఎమ ర్జెన్సీ ఏ పాజిటి వ్ బ్లడ్ అవసరం ఉందని మిత్రునీ ద్వారా సమాచా రం అందగా కాగజ్ నగర్ లోని జీవనా ధార బ్లడ్ బ్యాంక్ నందు ఈరోజు రక్తదానం చేయడం చేశా రు. ఈ సందర్భంగా బంధం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమ్మ శ్రీకాంత్ మాట్లాడుతూ! అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని రక్తందానం చేయడం వల్ల ఇంకొక రి ప్రాణాలను రక్షించవచ్చని, అన్నారు.అదేవిధంగా మనం రక్తాన్ని దానం చేయడంతో మన శరీరంలో రక్తం అభివృద్ధి చెందు తూనే ఉంటుందని అన్నారు. దానివల్ల మనం కూడా ఆరోగ్యం గా ఉండవచ్చని, ఇతరులకు కూడా ప్రాణ రక్షణ కల్పించవచ్చు అని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని అన్నారు.తెలంగాణ ప్రజల హృద యాలే మన ఊరుగా. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ, రైతు రాజ్యమే, ధ్యేయంగా దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.మా రేవం తన్న జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అదృష్టంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పుట్టినరోజు శుభా కాంక్షలుతెలిపారు.

# ఉమ్మలాడ గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ సూరిశెట్టి గంగాయ మ్మ అవిశ్రాంత సేవలకు అవార్డు

**మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ అద్దంకి దయా కర్ చేతులమీదుగా అత్యుత్త మ సేవ పురస్కారం**

**సిర్పూర్(టి) నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లామున గపాక మండలం ఉమ్మలాడ గ్రామ పంచాయితీ ప్రెసి డెంట్ సూరిశెట్టి గంగాయమ్మ (ఎస్సార్) అవిశ్రాంత సేవలకు సేవలకు ప్రతికగా అత్య త్తమ సేవ పురస్కారం ఈరోజు హైదరాబాద్ లోని తెలుగు యూని వర్సిటీ పొట్టి శ్రీరాములు ఆడిటోరి యంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్,ఎంపీ మల్లు రవి ఎమ్మె ల్సీ అద్దంకి దయాకర్ చేతు ల మీదుగా అత్యుత్తమ సేవ పుర స్కార అవార్డును అందుకున్నా రు.అనంతరం ఉమ్మల గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ సూరిశెట్టి గంగమ్మ (ఎస్సార్) ను ఘనంగా సన్మానించి సత్కరించారు.మం త్రుల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందు కున్న పంచాయతీ ప్రెసిడెంట్ గంగాయమ్మ ఒక ప్రకటన విడు దల చేస్తూ అత్యుత్తమ సేవలకు ప్రతీకగా ఈరోజు హైదరాబాద్ లోని తెలుగు యూనివర్సిటీ పొట్టి శ్రీరాములు ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులచే ఉత్తమసేవా పురస్కార అవార్డు ను అందుకోవడం చాలా ఆనందం గా ఉందని అన్నారు.ఈ అవార్డు నాలో ఆత్మ ధైర్యాన్ని పెంచిదని అన్నారు.మరెన్నో సేవా కార్యక్ర మాలను చేసేందుకు బాధ్యత కల్పించిందని అన్నారు.రాను రాను మరెన్నో కార్యక్రమాలు చేపడతానని అత్యుత్తమ సేవ పుష్కర అవార్డు గ్రహీత సూరిశెట్టి గంగాయమ్మ తెలిపారు.

# సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరి వినతి పత్రం సమర్పించిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**



**సిర్పూర్ (టి) నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు హైదరాబాద్ లో ఈ రోజు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా వారికి పలు పెం డింగ్ ప్రాజెక్టుల గురించి వివరిం చారు.జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు పీపీరావు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఖర్జి పెద్ద చెరువు పునరుద్ధరణ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల నిర్వహణ పనుల కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు.అనంతరం సిర్పూర్(టి)శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ!తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డిపిఆర్ పై చర్చించడం జరిగిందని అన్నారు.సానుకూ లంగా స్పందించిన సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి త్వరలో పెండింగ్ ప్రాజెక్టుల అంశం పై సమీ క్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామ ని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్, డీఈలు భద్రయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.ం

# చెన్నూరు ఇంచార్జి ఎఫ్ఆర్వోగా ప్రభాకర్..



**చెన్నూరు నవంబర్ 08(ప్రజాజ్యోతి):** చెన్నూర్ ఇంచార్జి ఎఫ్ఆర్వోగా డిప్యూటీ రేంజర్ పోలోజి ప్రభాకర్ శనివారం రోజున బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎఫ్ఆర్వోగా విధులు నిర్వహించిన శివకుమార్ ఈ ఏడాది మే నెలలో ప్రమోషన్ పై వెళ్లగా అ స్థానంలో కోటపల్లి ఎఫ్ఆర్వో సదానందంకు చెన్నూర్ ఎఫ్ఆర్వోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా శనివారం చెన్నూర్ ఫారెస్ట్ డివిజన్ లో డిప్యూటీ రేంజర్ గా పనిచేస్తున్న పోలోజు ప్రభాకర్ ను ఇంచార్జిగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభాకర్ ఇటీవల జరిగిన చెన్నూర్ ఫారెస్ట్ డివిజన్ యూనియన్ ఎన్నికలోనూ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.